## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ ఆదివారం 6 ఏప్రిల్ 2025 పేజీలు : 7 వెల : 2.00


## సన్నబియ్యం లబ్ధిదారుల ఇండ్లలో భోజనం చేయండి : మంత్రి ఉత్తమ్




పేదలకు పూర్తి స్థాయిలో ఆహార భద్రత కల్పించేందుకే సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టామని సివిల్‌సప్లయ్స్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.సన్నబియ్యం పంపిణీ చేస్తుండడంతో ప్రజలంతా సంబురాలు చేసుకుంటున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆ బియ్యంతో వండిన అన్నం తినడానికి తమ ఇండ్లకు రావాలని సీఎం రేవంత్ రెడ్డి సహా ప్రజాప్రతినిధులను ప్రజలు ఆహ్వానిస్తున్నారని చెప్పారు. శ్రీరామ నవమి రోజున భద్రాచలంలో సీతారాముల కల్యాణం తర్వాత సన్నబియ్యం లబ్ధిదారుడి ఇంట్లో సీఎం రేవంత్ రెడ్డి భోజనం చేస్తారని తెలిపారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో సన్నబియ్యం లబ్ధిదారులు పాలడుగు బుజ్జమ్మ, వెంకటయ్య దంపతుల ఇంట్లో సన్న బియ్యంతో వండిన భోజనాన్ని ఉత్తమ్ తిన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ప్రతినిధులందరూ సన్నబియ్యం లబ్ధిదారుల ఇండ్లలో భోజనం చేస్తారని ఆయన తెలిపారు.

## యువత ఉపాధి కల్పన కోసం కృషి చేస్తుంటే అడ్డుకోవద్దు...




హైదరాబాద్ లో పారిశ్రామిక కారిడార్‌కు ప్రయత్నిస్తుంటే సోషల్ మీడియా ద్వారా కొందరు అడ్డుకోవాలని చూస్తున్నారని ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఫైర్ అయ్యారు. 2019లో అజాంజాహి మిల్లు గ్రౌండ్‌లోని వందల ఏండ్ల మర్రి, వేప చెట్లను తొలగించి, పార్టీ మీటింగ్ పెట్టుకున్నప్పుడు పర్యావరణం గుర్తుకు రాలే దా..? అని ప్రశ్నించారు. హనుమకొండ జిల్లా పరకాలలో స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాను మంత్రి ప్రారంభించి.. వివిధ కంపెనీలకు ఎంపికైన యువతకు నియామక పత్రాలు అందించారు.అనంతరం సమావేశంలో మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలో గత పదేండ్లు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక యువత తీవ్ర ఇబ్బందులు పడ్డారని, ఇప్పుడు కాంగ్రెస్‌ప్రభుత్వం ఉపాధి కల్పనకు కృషి చేస్తుంటే అడ్డుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రగతి ప్రభుత్వం కృషి చేస్తుంటే అడ్డుకోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్‌ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్‌కు శ్రీకారం చుట్టిందన్నారు. త్వరలోనే 33 జిల్లాల్లో నైపుణ్యాభివృద్ధి సెంటర్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణ రావు, నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామ్‌రెడ్డి, హనుమకొండ, వరంగల్ కలెక్టర్లు ప్రావీణ్య, సత్య శారద, గ్రేటర్ కమిషనర్?అశ్విని తానాజీ వాకడే, డీఎఫ్ వో అనూజ్ అగర్వాల్, అధికారులు పాల్గొన్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA
































## ముంపు గ్రామాల ప్రజలకు ఉపాధి హామీ పనులు ప్రారంభం, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ , ఏప్రిల్ 05 ( మన వార్త ప్రతినిధి నందు రావు ):** వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో ముంపు గ్రామాల ప్రజలకు ఉపాధి హామీ పథకం కింద 100 రోజుల పని కల్పించడానికి ఫిష్ ఫండ్ ల (చేపల కుంట ) పనులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.

## ఘనంగా జగ్జీవన్ రాం జయంతి వేడుకలు



**జహీరాబాద్, ఏప్రిల్ 5 (మన వార్తా):** జహీరాబాద్ లో మాజీ ఉప ప్రధాన మంత్రి బాబు జాగ్జీవన్ రాం జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ ఇన్చార్జి చంద్రశేఖర్, బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పస్థాపూర్ ప్రాంతంలో గ్రామీణ పోలీసు స్టేషన్ ముందు, చింతల్ ఘట్ కూడలి రోడ్డు లో ఉన్న బాబు జాగ్జీవన్ రాం విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జాగ్జీవన్ రాం పొందిన రాజకీయ పదవులను, సేవలను గుర్తు చేస్తూ, ఆయన అడుగుజాడల్లో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమాల్లో బాబు జాగ్జీవన్ రాం అభిమానులు, ఉద్యోగులు, సామాజిక కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సీతారామచంద్ర కళ్యాణ దేవాలయ వార్షికోత్సవం



**రామాయంపేట (మన వార్తా ప్రతినిధి రాచర్ల నరేందర్)** ఏప్రిల్ 5 రామాయంపేట మండల కేంద్రంలోని శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి దేవాలయం 21వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా అంగరంగ వైభవంగా గత నాలుగు రోజులు గా కొనసాగుతున్నాయి విశ్వక్సేనారాధన, నవ కళాశాస్థాపన, నిత్య హెూమము, ధ్వజా రోహణము, తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు అనంతరం అర్చకులు మాట్లాడుతూ సంతానం లేని వారికి ఈ దేవాలయం వద్ద గత 20 సంవత్సరాలుగా గరుడ ముక్కలను కూడా జరుగుతుందని ఆ ప్రసాదం స్వీకరించిన వారికి ఎంతో మందికి సంతానం కలిగినదని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారన్నారు, సాయంత్రం స్వామివారి ఎదుర్కోలు కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు, కూర్మాచలం సత్యనారాయణ చార్యులు, శ్రీనివాసాచార్యులు, ఫణీంద్రాచార్యులు, వంశీకృష్ణ, రాఘవాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ గోశాల,అన్నదాన ట్రస్ట్ కు విరాళం



**వేములవాడ , ఏప్రిల్ 05 ( మన వార్త ప్రతినిధి నందు రావు ):** హైదరాబాద్ వాస్తవ్యులు మదికంటి సృజన్ స్వాతి దంపతులు శనివారం రోజు స్వామి వారిని దర్శించుకొని స్వామి వారి గోశాలకు రూ.ఒక లక్ష రూపాయలు, అన్నదానం ట్రస్టునకు 1లక్ష,50 వెయిలు స్వామివారికి 63వెయిల ,638 లు విరాళం గా ఆలయ ఈఓ కె. వినోద్ రెడ్డి కి 3 లక్షల,13 వెయిల ,683 ల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అకౌంట్స్ అధికారి ఆగం రావు ఉన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ ఆదర్శప్రాయుడు నాయిని యాదగిరి



**గజ్వేల్ ఏప్రిల్ 05(మన వార్త ప్రతినిధి జీ మురళి)** భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శనివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు టీపీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి, ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ ఆదర్శప్రాయుడని, ఉప ప్రధానిగా భారతదేశానికి విశేష సేవలు అందించిన మహనీయుని అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉప్పల ప్రవీణ్, ఫారుక్ జానీ,తిరుపతి, ఆంజనేయులు గౌడ్, సమీర్, ఇర్షాద్, నరసింహ, దాసు,రాజు గౌడ్,శ్రవణ్ రావు,మహేశ్వర్, మీర్జా జమీర్ బేగ్, షేర్ల భాస్కర్,రాజు,నరేష్, శ్రవణ్ కుమార్ మోచే ప్రభాకర్, మైస నాగరాజు, మైస ఎల్లం, చింటూ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణానికి ముస్తాబైన వేములవాడ రాజన్న సన్నిధి



**వేములవాడ , ఏప్రిల్ 05 ( మన వార్త ప్రతినిధి నందు రావు ):** వేములవాడ రాజన్న ఆలయంలో ఆదివారం జరిగే సీతారాముల కళ్యాణానికి ఆలయం ముస్తాబవుతుంది. ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఆలయ ఈవో వినోద్, ఆలయ అధికారులతో పర్యవేక్షిస్తున్నారు. దాదాపు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు అధికారులు చెబుతున్నారు. ప్రతి సంవత్సరం హరిహర క్షేత్రమైన వేములవాడ రాజన్న ఆలయంలో ఘనంగా సీతారాముల కళ్యాణం జరుగుతుంది.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**-కలెక్టర్ సందీప్ కుమార్...**



**వేములవాడ , ఏప్రిల్ 05 ( మన వార్త ప్రతినిధి నందు రావు ):** హాజరైన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, ఎస్పీ, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్పర్సన్,బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేస్తున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వేడుకలను ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించగా, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, ఎస్పీ మహేష్ బి గితె, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ స్వరూప తదితరులతో కలిసి బాబు జగ్జీవన్ రామ్ జయంతి చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కేక్ కట్ చేసి, స్వీట్స్ పంపిణీ చేశారు. అంతకుముందు బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి, బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో జడ్పీ సీఈవో వినోద్ కుమార్, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, ఎస్సీ అభివృద్ధి అధికారి రాజ మనోహర్ రావు, ఆయా శాఖల అధికారులు, అంబేద్కర్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### అయోధ్యలో వెలసిన రాముడు కంటే దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలంలో

## రాముడు నడయాడిన ప్రాంతం భారతదేశానికి తలమానికం

**-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత ,జోలి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు...**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 5( మనవార్త ప్రతినిధి)**

భద్రాచలం : అయోధ్యలో వెలసిన రాముడు కంటే దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలంలో రాముడు నడయాడిన ప్రాంతం భారతదేశానికి తలమానికమని అటువంటి రాముడి కళ్యాణానికి దేశ విదేశాల నుంచి భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అధికారులకు ఆదేశించారు. శుక్రవారం నాడు భద్రాచలంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం, పట్టాభిషేకం మహెూత్సవాల నిర్వహణపై ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాముల వారి కళ్యాణానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు అందజేయడానికి వస్తున్నందున జిల్లా యంత్రాంగం సమన్వయంతో వారికి అప్పగించిన బాధ్యతలే కాకుండా తోటి అధికారుల బాధ్యతలు కూడా తీసుకొని వివిఐపీలకు, వీఐపీలకు,రామ భక్తులకు గాని, ప్రజలకు గాని ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మర్యాదపూర్వకంగా ప్రవర్తించి అందరూ తనివి తీర కళ్యాణం తిలకించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. స్వామి వారి కళ్యాణం వైభవపేతంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, భక్తుల రాకను దృష్టిలో పెట్టుకొని అందుకు తగ్గట్లు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఈనెల 06 వ తేదీన స్వామివారి కళ్యాణం ఉదయం 10:30 నుండి 12 గంటల 30 నిమిషాల వరకు జరుగుతుందని అలాగే ఏడవ తేదీన జరిగే మహా పట్టాభిషేకం ఉదయం 10:30 గంటల నుండి 12:30 గంటల వరకు జరుగుతుందని అన్నారు. భక్తుల సౌకర్యార్థం స్వామి వారి కళ్యాణం టికెట్లు దేవస్థానం సి ఆర్ ఓ కార్యాలయం, భద్రాచలం ఆర్డీవో కార్యాలయంలో అందుబాటులో ఉంచామని, అలాగే ఆన్లైన్లో కొనుగోలు చేసుకోవడానికి ప్రత్యేకమైన యాప్ ద్వారా అవకాశం కల్పించడం జరిగిందని అన్నారు.భక్తులు గోదావరి లోకి వెళ్లకుండా భారీ కేడింగ్ ఏర్పాటు చేయాలని, రిస్క్ బోట్లు, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుకోవాలని, స్త్రీలు బట్టలు మార్చుకునే షెల్టర్లు ఏర్పాటు చేయాలని, పర్ణశాలలో కూడా భద్రాచలంలో చేసిన విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని ఇరిగేషన్ శాఖ వారికి ఆదేశించారు.అధికారులందరూ తమకు అప్పగించిన బాధ్యతలను కళ్యాణం తిలకించడానికి వచ్చే భక్తులు మన బంధువుల మాదిరిగా భావించి వారికి ఎటువంటి లోటుపాట్లు జరగకుండా శ్రద్ధ తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అటవీ అభివృద్ధి సహకార సంస్థ చైర్మన్ పోదాం వీరయ్య, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో బి, రాహుల్, ఎస్పీ రోహిత్ రాజ్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్, ఆర్డీవో దామోదర్ రావు, ఈవో రమాదేవి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగజీవన్ రావ్ జయంతి లో పాల్గొని నివాళులర్పించిన

**-తెలంగాణ పత్రిక ఆర్సి రిపోర్టర్. కొత్తగూడెం నియోజకవర్గం ఇంచార్జ్. కొప్పుల రమేష్ మహారాజ్...**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 5 (మనవార్త ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలోని. కలెక్టరేట్లో. జయంతిని ఘనంగా నిర్వహించిన. దళిత సంఘాల నాయకులు ఆధ్వర్యంలో. ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో. దళిత నాయకుడు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు. దళిత రిపోర్టర్. కొప్పుల రమేష్ మహారాజు మాట్లాడుతూ. బాబు జగజీవన్ రావు అడుగుజాడల్లో నడవాలని. ఆయన ఆశయ సాధనలో భాగంగా ముందుకు నడవాలని. బాబు జగన్ జీవన్ రావ్ స్ఫూర్తితో. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు. అగ్రవర్ణాలకు బానిసలు కాకుండా. రాజ్యాంగ స్ఫూర్తితో. ముందుకు నడవాలని. ఆయన పిలుపునిచ్చారు. ముందుగా ఆయన. బాబు జగజీవన్ రావ్ చిత్రపటానికి పూలమాల వేసి. ఘనంగా సన్మానించినా రు. దళితులంతా ఏకతాటిపై ఉండాలని. ఏ దళిత సోదరులకు ఏ ఆపద వచ్చినాక ముందు నడవాలని. ఆయన సూచనలు ఇచ్చారు. ఒకరి స్వార్థ గురించి పని చేయకుండా. జాతిని ముందుండి నడిపించాలని. ఈ ఆయన ఈ సభ ముఖంగా కొనియాడారు.

## సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



**నార్సింగి (మన వార్తా ప్రతినిధి రాచర్ల నరేందర్)ఏప్రిల్ 5** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సన్న బియ్యం సరఫరా కార్యక్రమాన్ని మండల పరిధిలోని జప్తి శివునూరు గ్రామం లోని పౌర సరఫరాల దుకాణంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చాంద్ పాషా ఆధ్వర్యంలో ప్రారంభించార. ఈ సందర్భంగా చాంద్ పాషా మాట్లాడుతూ ధనికులు తినే సన్న బియ్యం రాష్ట్ర పేదలు కూడా తినాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నారని అన్నారు. ప్రజా ప్రభుత్వమైనా కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వం లా కాకుండా ధనిక పేద అన్న భేదం లేకుండా అన్ని వర్గాల శ్రేయస్సును కోరుతూ అందరినీ కలుపుకొని ముందుకు సాగుతుందని అన్నారు. మునుముందు ఇంకా అనేక ప్రజా సంక్షేమ పథకాలతో, ముందుకు సాగడం జరుగుతుందని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కట్టుబడి ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ ఉపాధ్యక్షుడు రాందాస్, ప్రధాన కార్యదర్శి గణేష్, మాజీ ఉప సర్పంచ్ రుక్మద్దీన్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చందూ యాదవ్, రమేష్, నాగరాజు, భాద్య, నాయకులు మైలారం సిద్దిరాములు, ఎల్లం, స్వామి, బాలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**చిన్న శంకరంపేట(మన వార్త ప్రతినిధి రాచర్ల నరేందర్) మెదక్ జిల్లా**

చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన ప్రముఖ రాజకీయ నాయకుడు సామాజిక సంస్కర్త బాబు జగ్జీవన్ రావు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నారాయణ గౌడ్, కాంగ్రెస్ నాయకులు శ్రీమన్ రెడ్డి, రాజిరెడ్డి, దళిత సంఘాల నాయకులు మురళి, రామచంద్రం, సాయిలు, నర్సింహ, శివకుమార్, దుర్గ పతి, జనార్ధన్, జీవన్, రాజ్ కుమార్ గౌడ్, అక్బర్, మోహన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు

## వేములవాడ పట్టణంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి జింక శ్రీధర్



**వేములవాడ, ఏప్రిల్ 05 ( మన వార్త ప్రతినిధి జాల సురేష్ రెడ్డి )**
వేములవాడ పట్టణంలో బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ కార్యాలయంలో దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ అధ్యక్షులు జింక శ్రీధర్ మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త మరియు దేశ మాజీ ఉప ప్రధానిగా బాబు జగ్జీవన్ రామ్ సేవలు నేటి సమాజానికి ఆదర్శం అన్నారు. దేశ స్వతంత్ర పోరాటంలో కీలకపాత్ర పోషిస్తూనే సామాజిక సమానత్వం కోసం ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించి సామాజిక సమానత్వం కోసం వారు చేసిన పోరాటాన్ని స్ఫూర్తి మరువలేమన్నార్ను. బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వేములవాడ పట్టణంలో లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు. పట్టణంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం ప్రభుత్వం ఏర్పాటు చేసి నేటి యువతకు మహనీయుని స్ఫూర్తి అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. అణగారిన వర్గాల నుండి దేశ ఉప ప్రధానిగా ఎదిగిన విధానం నేటితరం యువత ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బహుజన సేన రాజన్నసిరిసిల్ల ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి లక్కే సాగర్, ఉపాధ్యక్షుడు సుంకరి శ్రీకాంత్, వేములవాడ మండల అధ్యక్షుడు నేదురి రాజు, జింక శ్రీకాంత్, ముద్రకోల గణేష్, నేదురి శ్రీకాంత్, అలువాల రాము, పొత్తూరి మనోహర్, లక్కే దినాకర్, మల్లారం హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగిలో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**నార్సింగి (మన వార్త ప్రతినిధి రాచర్ల నరేందర్)**
స్వతంత్ర్య భారత దేశ తొలి ఉప ప్రధాని మంత్రి బాబు జగ్జీవన్ రామ్ జయంతి ని మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద స్నేహ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాల వేసి అఖిల పక్ష నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి, సమాజానికి చేసిన సేవలను గుర్తు చేసుకుని ఆయనను కొనియాడారు. అణగారిన వర్గం నుంచి వచ్చి సమాజ శ్రేయస్సు కోసం ఎన్నో పోరాటాలు చేశారని, జీవిత కాలం లోని 30 సంవత్సరాలు వివిధ శాఖల మంత్రి గా దేశానికి సేవ చేశారని, గుర్తు చేశారు, దేశం కరువు పరిస్థితులలో ఉన్నప్పుడు వ్యవసాయ శాఖా మంత్రిగా దేశాన్ని కాపాడి ముందుకు సాగిన నేటి నాయకులకు ఆయన ఆదర్శమని అన్నారు. రాష్ట్ర, దేశ ప్రభుత్వాలు జగ్జీవన్ సేవలను గుర్తించి భారత రత్న ఇవ్వాలని అఖిల పక్ష నాయకులు డిమాండ్ చేశారు. జగ్జీవన్ జీవితాన్ని నేటి తరం ఆదర్శంగా తీసుకుని ఆయన అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు అధ్యక్షుడు మ్యాతర్ సిద్ధ రాములు, రోమాల రాజు, కుంట చిన్న స్వామి, మాజీ వార్డు సభ్యుడు జోగు జీవన్ కుమార్ , ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చిగురుపల్లి ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు బాచి స్వామి, కిసాన్ మోర్చ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, బాబా గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మైలారం బాబు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సత్య పాల్ రెడ్డి, తాళ్ళ పెద్ద కృష్ణా గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీరామ్, లక్ష్మి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట దేవస్థాన డైరెక్టర్ గా రిక్కల నారాయణ రెడ్డి



**కమలాపూర్ ఏప్రిల్ 05(మన వార్త ప్రతినిధి ఏలిమి రాజు)**
హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం మర్రిపల్లిగూడెం గ్రామనికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీ రిక్కల నారాయణ రెడ్డిని శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం ఇల్లందకుంట కమిటీ డైరెక్టర్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.నా పైన నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు ఆర్టీసీ మరియు బీసీ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ మరియు హుజూరాబాద్ నియోజక వర్గ ఇంచార్జ్ వొడితాల ప్రణవ్ బాబు కి హృదయపూర్వక నమస్కారాలు తెలియజేస్తూ, నాకు సహకరించిన మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్,వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య,మండల అధ్యక్షులు చరణ్ పటేల్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలసాని రమేష్ గౌడ్, బొల్లం రాజిరెడ్డి,పొడిటి బిక్షపతి,మాట్ల రమేష్,మౌటం కుమారస్వామి,యూత్ ప్రెసిడెంట్ దూడ శ్రీకాంత్,వాసాల శ్రీను, మనీష్ గౌడ్ లకు ధన్యవాదాలు తెలియజేశారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ




**గజ్వేల్ ఏప్రిల్ 05 ( మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రభుత్వ హాస్పిటల్ వద్ద లైన్స్ క్లబ్ స్నేహ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అల్పాహార పంపిణీ శనివారం 4 వ సంవత్సరం 278వ రోజుకు చేరుకుంది, లయన్ గోలి సంతోష్, లయన్ దొంతుల సత్యనారాయణ జన్మదినం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారంతో పాటు, బిర్యానీ, అరటి పండ్లు అందజేశారు, ఈ సందర్భంగా మున్సిపల్ తాజా మాజీ ఛైర్మన్ రాజమౌళి,లయన్ ఉప్పల మెట్టయ్య,లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు మల్లేశం గౌడ్, లయన్ నంగునూరి సత్యనారాయణ,లయన్ దుర్గాప్రసాద్, మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని లయన్స్ క్లబ్ సభ్యుల సౌజన్యంతో ప్రతిరోజు ఉదయం అల్పాహార పంపిణీ చేయడం జరుగుతుందని అందులో భాగంగా లయన్ గోలి సంతోష్ లయన్ దొంతుల సత్యనారాయణ జన్మదినం సందర్భంగా వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది అని అన్నారు, ఈ కార్యక్రమంలో లయన్ నేతి శ్రీనివాస్, గుడాల రాధాకృష్ణ,మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్, టీచర్ సత్యనారాయణ, పరమేశ్వర చారి, ఎన్ సి సంతోష్, అజయ్ ,డాక్టర్ కుమారస్వామి, అయిత సత్యనారాయణ,టీచర్ సంతోష్, సామ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం,జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఐపిఎస్



**వేములవాడ, ఏప్రిల్ 05 ( మన వార్త ప్రతినిధి జాల సురేష్ రెడ్డి )**
డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన జిల్లా ఎస్పీ, ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.మహనీయుడు స్వతంత్ర సమరయోధుడు మరియు గొప్ప సంఘసంస్కర్త వెనుకబడిన వర్గాల నుంచి వచ్చి భారత పార్లమెంటులో 40 సంవత్సరాల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా కూడా పనిచేశారు.బయోగ్రఫీ పట్టుదల నిండిన ఆత్మవిశ్వాసంతో అడుగులు వేస్తూ తన రాజకీయ జీవితాన్ని ఆదర్శప్రాయంగా కొనసాగించారు. విద్యావేత్తగా మచ్చలేని నిస్వార్థ నాయకునిగా కరువు కోరల్లో చిక్కిన భారతావని వ్యవసాయ మంత్రిగా హరిత విప్లవాన్ని సహకారం చేసి భారత ఆహార గిడ్డంగులను ఏర్పాటు చేసి ఆదర్శంగా నిలిచారు. కయ్యానికి కాలుదువ్విన బ్రిటిష్ శత్రువులను మట్టి కరిపించి భారతదేశానికి విజయాన్ని సాధించిన భారత సేనకు మంత్రిగా ధీరోదాత్తతను ప్రదర్శించి, యావత్ భారత ప్రజానీకం గుండెల్లో నేటికీ సజీవంగా ఉన్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆర్. ఐ అడ్మిన్ రమేష్, ఆర్.ఎస్.ఐ సాయి కిరణ్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చర్మకారుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా 118వ డా.బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 5(మన వార్త ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం: రైల్వే స్టేషన్,ఏప్రియల్ 05:- చర్మకారుల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు చదలవాడ సూరి అధ్యక్షతన జరిగిన మాజీ ఉప ప్రధాని డా.బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతిని చర్మకారులతో కలిసి ఘనంగా నిర్వహించినారు.ఈ కార్యక్రమానికి కలవల చంద్రశేఖర్, సింగరేణి లైజన్ ఆఫీసర్ కొత్తగూడెం, ముఖ్యఅధితిగా హాజరు ప్రసంగించారు. డా.బాబు జగ్జీవన్ రామ్ గారు సుధీర్ఘకాలం రాజకీయం జీవితం గడిపి, తను కొవ్వొత్తిలాగ కరిగిపోతు దళితుల జీవితాలలో వెలుగులు నింపిన మహనీయులు అని కొనియాడినారు.డా.బి.ఆర్.అంబేద్కర్ గారు రాసిన భారత రాజ్యాంగాన్ని పూర్తిగా పార్లమెంట్ లో అమలు జరిగే విధంగా కృషి చేసిన వ్యక్తి అని చెప్పినారు. కార్మిక చట్టాలను,ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా,హరిత విప్లవం,రైల్వేలో దళితులకు అవకాశాలు,రక్షణ శాఖలో అనేక సవరణలు,దేశ ఉప ప్రధానికి వన్నె తెచ్చిన వ్యక్తిగా భారతదేశ చరిత్ర లో సువర్ణ అధ్యాయాన్ని లిఖించినారని తెలిపినారు.ఈ కార్యక్రమం లో డా.జీ.యస్.ఆర్.ట్రస్ట్ కో ఆర్డినేటర్,మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ,జిల్లా కబడ్డీ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ మోదుగు జోగారావు,ఏజన్సీదళిత హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకులు బొమ్మర శ్రీనివాస్,ఆటో యూనియన్ నాయకులు కనకం సూరి,నరాల రాజేష్, దూడపాక శివ ప్రసాద్,పెద్దపుడి రాము,పెట్టల సతీష్,పెద్దపడి నాగేంద్ర బాబు,ఇనపనూరి బాబు,ఆముదాల ప్రసాద్,గడ్డపార్ల శ్రీను,జైదా వెంకన్న,అంబాల శ్రీను,బోట్ల శ్రీను,కుంపటి నాగరాజు,బండిపెల్లి కిరణ్,కండె మహేష్ తదితరులు పాలుగోన్నారు.

## తిప్పనగుల్లలో సన్న బియ్యం పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



**నిజాంపేట(మన వార్త ప్రతినిధి రాచర్ల నరేందర్) ఏప్రిల్ 5**
నిజాంపేట మండల పరిధిలోని తిప్పనగుల్ల గ్రామంలో శనివారం గ్రామ కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సన్నబియ్యానికి కృషి చేసిన రేవంత్ రెడ్డి,కి స్థానిక ఎమ్మెల్యే రోహిత్ రావు, కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నర్సింలు, ఐలయ్య,మల్లేశం, కొమురయ్య,రమేష్ కృష్ణమూర్తి, భూమయ్య రాజు మురళి మనోహర్,రాములు,శంకర్,డీలర్ దేవదాసు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు




**నిజాంపేట(మన వార్తా ప్రతినిధి రాచర్ల నరేందర్)** నిజాంపేట మండల కేంద్రంలో శనివారం దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యంలో డా,బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ అని ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. నేటి యువత ఆయన నడిచిన మార్గంలో నడవాలని ఆయన చూపిన ఆశయాల మేరకునేటి యువత నడుచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టీఎస్జిల్లా అధ్యక్షుడు గరుగుల శ్రీనివాస్,డిపిఎఫ్ జిల్లా నాయకులు సంజీవ్,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులుసుధాకర్,అమర్,బండారి ఎల్లం,టంకరి లక్ష్మణ్,స్వామి, అబ్దుల్ పాషా,ఎరుకల శ్రీనివాస్, నర్సింలు,తదితరులు పాల్గొన్నారు.

## ధర్మనగర్ కమలాపూర్ మండల మ్యాప్ లో ఉందా...



**- ధర్మ నగర్ ప్రజల ఆవేదన..**
**- మాకు శాశ్వత పరిష్కారం చూపాలి..**
**కమలాపూర్ మన వార్త ప్రతినిధి ఏలిమి రాజు - ( ఏప్రిల్ 05 )**
కమలాపూర్ మండల పరిధిలోని పంగిడిపల్లి గ్రామం ధర్మ నగర్ ప్రజల గోస పట్టించుకునే నాధుడే లేకుండా పోయిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. త్రాగడానికి నీళ్లు లేక నెల రోజులు అవుతున్నా కూడా అటువైపు చూసిన అధికారి గాని ప్రజాప్రతినిధులు గాని లేరని త్రాగడానికి నీళ్లను వాగుల్లో నుండి బాగుల దగ్గర నుండి కిలోమీటర్ దూరం వెళ్లి తీసుకొచ్చుకునే పరిస్థితి వచ్చిందని తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పటి ప్రజాప్రతినిధులను మా గ్రామ సమస్య పట్టించుకోండని అడిగితే మీరు మాకు బానిసలు లాగా ఉండాలి తప్ప మాకు వీలైతే నే మీ గ్రామాన్ని పట్టించుకుంటామని లేకపోతే మీరు అలాగే ఉండాలని చాలా హీనంగా మాట్లాడుతున్నారని ధర్మ నగర్ ప్రజలు అంటున్నారు. ధర్మ నగర్ లోని వాటర్ ట్యాంక్ నుండి పంగిడిపల్లి గ్రామానికి నీళ్లు వెళుతున్నాయి గానీ ఇక్కడే ఉన్న ధర్మానగర్ కి కనీసం ఒక పది నిమిషాలు కూడా నీళ్లు ఇవ్వడం లేదని చిన్నచిన్న పిల్లలు నీళు లేక అల్లాడిపోతున్నారని తమ బాధను వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ కార్యదర్శికి కారో బార్ కి పంపు డ్రైవర్ కి చెప్పినా కూడా మీకు నీళ్లు ఇవ్వం ఏం చేసుకుంటారో చేసుకో అని బెదిరింపులకు దిగుతున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. మండల అధికారులు ధర్మ నగర్ ప్రజలకి త్రాగడానికి నీళ్లు అందించే విధంగా తక్షణమే చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని ధర్మనగర్ ప్రజలు మండల అధికారులను వేడుకుంటున్నారు. అలాగే ప్రజాపాలనలో ప్రజల కష్టాలు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకుని మా ధర్మ నగర్ కి శాశ్వత పరిష్కారం చూపించాలని ధర్మానగర్ ప్రజలు కోరుతున్నారు.

## జ్యోతి నగర్ హనుమాన్ దేవాలయంలో
## శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం ఏర్పాట్లు



**కరీంనగర్ జ్యోతి నగర్ ఏప్రిల్ 05 :( మన వార్త ప్రతినిధి):** కరీంనగర్ జ్యోతి నగర్ శ్రీ సంతోషి మాత పంచముఖ వినాయక శ్రీ హనుమాన్ దేవాలయం ఆవరణలో అంగరంగ వైభవంగా జరగబోయే శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మంచినీరు పులిహోర ప్రసాద వితరణ పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేశామని ఈవో శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు చవిటి రామశర్మ, అర్చకులు రాంపల్లి రాజేశ్వర శర్మ, కార్తీక్ శర్మ, హనుమాన్ భక్తులు కోడిపల్లి కృష్ణ కృష్ణ స్వామి (కిట్టు) బూర్ల శ్రీనివాస్, అంబులెన్స, శేఖర్, మంద పవన్ కుమార్, సింగరి రాజేందర్, నీల నాగరాజు, లక్ష్మణ్, రామ్, లక్కీ, తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి..



**–ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..**

**వేములవాడ, ఏప్రిల్ 05 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ ):** బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేస్తున్నామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారి విగ్రహానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు.వారు మాట్లాడుతూ మహనీయుల ఆశయ సాధనకు పాటు పడదామని పేర్కొన్నారు. నేటి యువత వారి జీవితాలను తెలుసుకొని నిత్య జీవితంలో ముందుకు పోవాలన్నారు. గతంలో నుండి ప్రతి సంవత్సరం ఇక్కడికి రావడం జరుగుతుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు పోతున్నామని తెలిపారు.. పది సంవత్సరాలుగా పడవ పడ్డా మరి పెల్లి రిజర్వాయర్ పనులు వేగంగా కొనసాగుతున్నాయని వచ్చే వర్షాకాలంలో మరిపెల్లి రిజర్వాయర్లో నీటిని ఆపే విధంగా పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. రిజర్వాయర్లో నీటి నిల్వ ఉండడం వల్ల భూగర్భ జలాలు పెరిగి మన ప్రాంతంలోని సాగునీటికి త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు ఉండయని అన్నారు.గతంలో రైతులు రోడ్ ఎక్కుతాయ్ గాని నీటి విడుదల చేసే పరిస్థితి ఉండేదని. కానీ ఒక రైతుబిడ్డగా ప్రజా ప్రభుత్వంలో రైతులు రోడ్డు ఎక్కాక మునుపే నీటిని విడుదల చేయడం జరిగిందని తెలిపారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**గజ్వేల్ ఏప్రిల్ 05 (మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజక వర్గం వర్గల్ మండల కాంగ్రెస్ నాయకులు శనివారం హైదరాబాద్ బంజారాహిల్స్ లోని మినిస్టర్ క్వార్టర్స్ లో రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన వర్గల్ మండల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి,రామలింగారెడ్డి,సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అనిల్ రెడ్డి,నాయకులు సల్మాన్,నందకుమార్ భాస్కర్ పోతగాళ్ల మల్లేష్,నవీన్,ప్రభాకర్,భాస్కర్ తదితరులు.

# సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నాయిని యాదగిరి



**గజ్వేల్ ఏప్రిల్ 05 ( మన వార్త ప్రతినిధి జీ మురళి)** తెలంగాణ ప్రభుత్వం భారతదేశంలో మొట్టమొదటిసారిగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం సాహసోపేత నిర్ణయం అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాయిని యాదగిరి అన్నారు. శనివారం గజ్వేల్ లో సన్న బియ్యం పంపిణీ పథకంలో భాగంగా పలువురికి సన్నబియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల ప్రవీణ్ కుమార్, జాలిగామ మాజీ సర్పంచ్ ఆంజనేయులు గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ సమీర్ ఇర్షద్, నాయిని తిరుపతి, నరసింహ దాస్, ఫారుక్ జానీ, బాలయ్య గారి రాజు గౌడ్, మహేశ్వర్, మిర్జా జమీర్బేగ్, షేర్ల భాస్కర్, రాజు, మింద నరేష్, బి శ్రావణ్ రావు, శ్రావణ్ కుమార్ రెడ్డి, మొచే ప్రభాకర్, మైస నాగరాజు, మైస ఎల్లం, సంగుపల్లి చింటూ,తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేసిన పంజాల రవి గౌడ్



**గజ్వేల్ ఏప్రిల్ 05 (మన వార్త ప్రతినిధి జీ మురళి)** నిరుపేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్ అని కాంగ్రెస్ నాయకుడు. పంజాల రవి గౌడ్ అన్నారు శనివారం సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన గుండు నరేష్ కు 37,500 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన పంజాల రవి గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమం కోసం కృషి చేస్తుందని, అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని అన్నారు హైదరాబాద్ లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్వార్టర్స్ లో గుండు నరేష్ కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేయడం జరిగిందని అన్నారు.

# కొకైన్ డ్రగ్స్ పట్టుకున్న ఎక్సైజ్ అధికారులు



**జహీరాబాద్, ఏప్రిల్ 5 (మన వార్తా):** ప్రైవేటు ట్రావెల్స్ బస్సులో కొకైన్ డ్రగ్స్ ను తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు జహీరాబాద్ ఎక్సైజ్ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. జహీరాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తెలిపిన వివరాల ప్రకారం ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ మెదక్ డివిజన్, జిల్లా మధ్య నిషేధ అధికారి నవీన్ చంద్ర ల ఆదేశానుసారం జహీరాబాద్ నియోజకవర్గం పరిధి చిరాగ్ పల్లి చెక్ పోస్ట్ వద్ద శనివారం ఉదయం 10 గంటలకు శంకర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డిటీఫ్ సంగారెడ్డి, బి కోటేశ్వర్ రావు సర్కిల్ ఇన్స్పెక్టర్, ఎస్ఐ జి హనుమంతు చిరాగ్ పల్లి చెక్ పోస్ట్ మరియు సిబ్బంది కలిసి వాహనాలు తనిఖీ చేశారు. ఒక ప్రవేట్ ట్రావెల్ బస్సులో అనుమానాస్పద వ్యక్తిని తనిఖీ చేయగా అతని వద్ద 10.30 గ్రామ్స్ కొకైన్ (డ్రగ్) లభించింది. డ్రగ్స్ తరలిస్తున్న వ్యక్తి పేరు డి చంద్ర శేఖర్ తండ్రి సత్యనారాయణ గా గుర్తించారు. అట్టి నిందితుడిని అరెస్టు చేసి, డ్రగ్స్ ను, అతని వద్ద ఉన్న మొబైల్ ఫోన్ ను స్వాదీనపరుచుకుని, రిమాండుకు తరలించినట్లు వివరించారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక ధ్రుఢత్వం లభిస్తుంది..




**–ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..**

**వేములవాడ , ఏప్రిల్ 05 ( మన వార్త ప్రతినిధి నందు రావు ):**

గంజాయి రహిత తెలంగాణ రాష్ట్రంగా తయారు చేయడమే లక్ష్యంగా చర్యలు,ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ ముగింపు వేడుకల్లో కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ క్రీడలతో మానసిక ఉల్లాసంతొ పాటు శారీరక ధ్రుఢత్వం లభిస్తుందనీ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.శనివారం వేములవాడ పట్టణంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రాజన్న జిల్లా ప్రీమియం లీగ్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా ఎస్పీ మహేష్ గీతే, ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతు క్రీడా పోటీల నిర్వహణ వల్ల మానసిక ఉల్లాసంతో పాటు ఇతర ప్రాంతాల ప్రజలతో స్నేహభావం పెరగడానికి ఉపయోగపడుతుందని అన్నారు. క్రీడలు అంటే ప్రత్యేక ఆసక్తితో వాలీబాల్ పోటీలలో పాల్గొని మంచి బహుమతుల సైతం తాను సాధించానని ప్రభుత్వ విప్ తెలిపారు.యువత కబడ్డీ కోకో వాలీబాల్ మొదలగు అన్ని రకాల క్రీడల వైపు ఆసక్తి చూపించాలని, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. యువత సన్మార్గంలో నడిచేందుకు గంజాయి రహిత రాష్ట్రంగా తయారు చేసేందుకు ముఖ్యమంత్రి రూపొందించిన ప్రణాళికలను పోలీసు అధికారులు క్షేత్రస్థాయిలో పక్కాగా అమలు చేయాలని అన్నారు. మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారిన వ్యక్తులను కౌన్సెలింగ్ ద్వారా మార్చే దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు.2036 ఒలంపిక్స్ నాటికి తెలంగాణ నుంచి పతకాలు సాధించాలని ఎలక్షన్ కు ప్రభుత్వం క్రీడా జ్యోతి పాలసీ తయారు చేస్తుందని అన్నారు. గచ్చిబౌలి స్టేడియంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. నిత్యం బిజీగా ఉండే డాక్టర్లు,లాయర్లు, ఉపాధ్యాయులు, పోలీసులు, పాత్రికేయులు, లయన్స్ క్లబ్ సభ్యులు అంతా ఒక చోట కలసి క్రీడా పోటీలు నిర్వహించడం, అభినందనీయమన్నారు.వేములవాడ ప్రాంతంలో మినీ స్టేడియం పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని, మర్రిపల్లి ప్రాంతంలో ఐదు ఎకరాల స్థలంలో క్రీడా మైదానం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాతో పాటు వేములవాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని పేర్కొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ యువతకు ఆదర్శం ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి



**గజ్వేల్ ఏప్రిల్ ( 05 మన వార్త ప్రతినిధి జీ మురళి)** భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శనివారం గజ్వేల్ పట్టణంలో స్థానిక బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించిన గజ్వేల్ ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరు మల్లారెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతకు ఆదర్శం బాబు జగ్జీవన్ రామ్ అని చదువుతోనే ప్రజల జీవితాలు బాగుపడతాయని, ప్రతి ఒక్కరూ చదువుకోవాలని, బాబు జగ్జీవన్ రామ్ కోరుకునేవారని, ఉప ప్రధానిగా భారతదేశానికి చేసిన సేవ మరువలేనిదని, వారు చూపిన బాటలో యువత పయనించాలని, అన్నారు, కులరహిత సమాజ నిర్మాణం కోసం పాటుపడిన, బడుగు బలహీన వర్గాల నేత, దేశ మాజీ ఉప ప్రధాని, దేశ స్వాతంత్రం కోసం, సామాజిక సమానత్వం కోసం పోరాడిన మహా నేత బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు, ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ సభ్యుడు గంగిశెట్టి రాజు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు సయ్యద్ బాబా, మామిడి కృష్ణ, రాజమణి రాంరెడ్డి,స్వామి, ప్రణయ రాజశేఖర్ రెడ్డి, ఆర్ అండ్ ఆర్ కాలనీ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బండ్ల వేణుగోపాల్, నాయిని శ్రీనివాస్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జలపతి తండా నుండి కిష్టంపేట వరకు పాదయాత్ర..




**–రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో భాగంగా...**

**వేములవాడ , ఏప్రిల్ 05 ( మన వార్త ప్రతినిధి నందు రావు ):**

చందుర్తి మండలం జలపతి తండా నుండి కిష్టంపేట గ్రామం వరకు పాదయాత్ర నిర్వహించారు. చందుర్తి మండలం కాంగ్రెస్ అధ్యక్షులు చింతపంటి రామస్వామి మాట్లాడుతూ, మొదట సనుగుల గ్రామం లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు, అర్పించమన్నారు. అహింసా పద్ధతిలో పోరాటం చేస్తూ, ప్రపంచానికి ఆదర్శంగా నిలిచి స్వాతంత్రం సిద్ధింపచేసిన మహాత్మా గాంధీతో పాటు ప్రజల స్వేచ్ఛ సమానత్వం కోసం రాజ్యాంగం రచించిన అంబేద్కర్ లను బిజెపి ఆర్ఎస్ఎస్ అవమాన పరుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేసాడు.పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ కు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం అని తెలిపారు. మహనీయుల ఆశయాలను కాపాడటంతో పాటు ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి కాంగ్రెస్ అగ్రనేత లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా జై బాపు,జై భీమ్,జై సమ్మిదాన్ అభియాన్ ర్యాలీ నిర్వహిస్తుందన్నారు.రాజ్యాంగ విలువలను కాపాడడానికి ప్రజల హక్కులను పరిరక్షించడానికి దేశవ్యాప్తంగా అన్ని పట్టణాలు గ్రామాలలో సామాజిక న్యాయం ఐక్యత కల్పించే ప్రధాన ఉద్దేశంతో సంవిధాన్ బచావో రాష్ట్రీయ పాదయాత్ర చేయాలని ఏఐసిసి నిర్ణయించిందన్నారు. గ్రామ గ్రామాన ఈ పాదయాత్ర చేయాలని పిలుపునిచ్చారు. ఈ పాదయాత్ర ద్వారా రాజ్యాంగ గొప్పతనాన్ని ప్రజలకి తెలియజేయడంతో పాటు మహనీయులను స్మరించేందుకు వారు చేసిన సేవలోను నేటి తరానికి తెలియజేయపరిచే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమం లో జై బాపు, జై భీమ్ ,జై సంవిదాన్ కో ఆర్డినేటర్ సంగీతం శ్రీనివాస్, రుద్రంగి కమిటీ మార్కెట్ వైస్ చైర్మన్, మాజీ సింగిల్ విండో చైర్మన్ ముస్కు ముకుంద రెడ్డి,రుద్రంగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరీం,రుద్రంగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏనుగు లచ్చి రెడ్డి, కిష్టంపేట మాజీ సర్పంచ్ లు కోమటి రెడ్డి సత్తి రెడ్డి,బాణాల గంగారెడ్డి, కిష్టంపేట ఎంపీ టిసి మొకాన పెల్లి మంజుల దేవరాజు,బండపల్లి మాజీ సర్పంచ్ మల్లేశం,నాయకులు పులి సత్తయ్య, బాణాల లక్ష్మారెడ్డి, మ్యాదరి లక్ష్మి రాజం, పోతుగంటి రఘుపతి,పోతుగంటి రంజిత్,కోమటి రెడ్డి శ్రీనివాస్, నాగిరెడ్డి, భైరగోని గోపి, పుల్లూరి జెలెందర్, కొమ్మ నారాయణ, మొకానపెల్లి సంజీవ్, కానుకరాజు, బీరయ్య,ముస్కు మల్లారెడ్డి, పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**చేగుంట(మన వార్త ప్రతినిధి రాచర్లనరేందర్)** ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో చేగుంట మండల కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి. ఈ సందర్భంగా తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్ మాట్లాడుతూ 1946లో, అతను జవహర్‌లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వంలో మొట్టమొదటి క్యాబినెట్ కార్మిక మంత్రి అని,అతను 1971 ఇండో-పాక్ యుద్ధం జరిగిన సమయంలో భారత రక్షణ మంత్రిగా ఉన్నాడన్నారు ఫలితంగా బంగ్లాదేశ్ ఏర్పాటు జరిగింది అని,, భారతదేశంలో హరిత విప్లవం, భారత వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో అతను దేశానికి గొప్ప సహకారం అందించాడని, అన్నారు 1974 కరువు సమయంలో, ఆహార సంక్షోభాన్ని నివారించటానికి ప్రయత్నించాడని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్ టీ యు మండల అధ్యక్షులు మనోహర్ రావు,తపస్ మండల అధ్యక్షులు రావుల వెంకటేష్, ఉపాధ్యాయ సంఘాల రాష్ట్ర,జిల్లా నాయకులు వరాల నర్సింలు, పాండు, సురేందర్, దేశ పతి కృష్ణ మూర్తి, సిద్దిరాములు, సత్యనారాయణ, రమేష్, ప్రవీణ్, పులి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్గీవన్ రామ్ జయంతి ఉత్సవాలు



**కమలాపూర్ ఏప్రిల్ 05(మన వార్త ప్రతినిధి ఏలిమి రాజు)** హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలంలో అంబేద్కర్ విగ్రహ చౌరస్తాలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పుల్ల కొమురయ్య,గౌరవ అధ్యక్షుడు మాట్ల వెంకటేశ్వర్లు,అంబేద్కర్ యువజన సంఘం హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్ల వినోద్ కుమార్,మాజీ ఎంపిపి మాట్ల రమేష్,మాజీ సర్పంచ్ శనిగరపు సమ్మయ్య,జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు పుల్ల శోభన్ బాబు,శనిగరపు జనార్దన్,పుల్ల ఐలయ్య పుల్ల శ్రీనివాస్,పుల్ల శ్రీకాంత్,మాట్ల రాజు,పుల్ల పున్నంచందర్, డా ఆర్ పుల్ల కుమారస్వామి,పుల్ల నవీన్,మాట్ల శ్రీధర్,పుల్ల రమేష్,పుల్ల రవితేజ,గిన్నరపు సుధీర్,శనిగరపు మాధవ్,అకినపెల్లి సన్నీ,పుల్ల వివేక్ మరియు యూత్ సభ్యులు పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటం కి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు..



**ఇల్లంతకుంట ఏప్రిల్ 05 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**
ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో గ్రామ ప్రత్యేక అధికారి ఎంపీడీవో శశికళ గ్రామ పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో మాజీ సర్పంచ్ మండల ఫోరం అధ్యక్షులు చల్ల నారాయణ మాజీ ఎంపీటీసీ పుష్పలత శనివారం రోజున డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల ఫోరం అధ్యక్షులు చల్ల నారాయణ మాట్లాడుతూ స్వతంత్రయ సమరయోధుడిగా సంఘసంస్కర్తగా తన పరిపాలన దక్షతతో అఖండ భారత వానికి విశేష సేవలు అందించిన గొప్ప మహానుభావుడు మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ ఆశా వర్కర్లు వివో అధ్యక్షులు అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## జై బాపు,జై భీం,జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర..



**జమ్మికుంట, ఏప్రిల్ 05( మన వార్త ప్రతినిధి):** ఏఐసిసి పిలుపు మేరకు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు శనివారం జమ్మికుంట మండల పరిధిలోని బిజిగిరి షరీఫ్ మరియు పాపయ్య పల్లెహొ గ్రామాలలో జై బాపు,జై భీం,జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కార్యక్రమం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరమనేని పరుశురామరావు ఆధ్వర్యంలోహొ నాయకులు,కార్యకర్తలతో వాడ,వాడన,,గడప గడపకు పాదయాత్ర నిర్వహించారు. ఈ నదర్వంగా వారు మాట్లాడుతూ బిజెపి పార్టీ అవలంబిస్తున్న వైఖరిని ఖండిస్తూ ఏదైతే 400సీట్లు వస్తే రాజ్యాంగ సవరణ పేరుతో రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం చేస్తామని పదేపదే పార్లమెంటులో గాంధీ పై మరియు అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ నిరంకుశ ధోరణికి పాల్పడుతున్న బిజెపి ప్రభుత్వాన్ని ఎండగట్టే సమయం దగ్గరలో ఉంది అని తెలియజేస్తూ రాజ్యాంగం రచించిన అంబేద్కర్ గారు భవిష్యత్తులో ప్రతి ఒక్క వ్యక్తికిహొ స్వేచ్ఛ, స్వాతంత్రం,సమానత్వం అందరికీ సమాన హక్కులు కల్పించే విధంగా రాజ్యాంగాన్ని రచించారని అలాంటి రాజ్యాంగాన్ని మార్చి నిరంకుశ పాలన చేద్దామని చూస్తున్న బిజెపి పార్టీ ని భవిష్యత్తులో తిరగనియ్యమని హెచ్చరించారు. ఈ కార్యక్రమలో ఫిషర్ మెన్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పింగిళి రాకేష్ ముదిరాజ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గూడెపుసారంగ పాణి , యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగాజు,మాజీ ఎం పీ టీ సీ వాసాల రామస్వామి,యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, ఎన్ ఎస్ యూ ఐ మండల అధ్యక్షుడు వాసాల సుధీర్, గ్రామ శాఖ అధ్యక్షులు వజ్జపల్లి సంతోష్, మాడిశెట్టి రాందాస్, గోశెట్టి సతీష్, సూరం పోశెట్టి, ఆకుల సంపత్, చందుపట్ల వెంకటేశ్వర్ రెడ్డి, ముద్దసాని రాములు పోలోజు సదానంద చారి, పువ్వాల రాములు, బిజిగిరి మల్లేశం, నితీష్ , అలీ షరీఫ్, రాచపల్లి రాజకుమార్,రాచపల్లి జగన్, రాచపల్లి రమేష్, సారయ్య, కొమరయ్య, రాజు, మాజి.సర్పంచ్ సూరంపోశెట్టి, మాజి సర్పంచ్ రాచపల్లి సదయ్య యుగేందర్, మోర్ సురేష్ గుండెకారి రాకేష్, వేణు, చంద్రం, మిస్సాడి వెంకన్న, గెల్లు రాజు,వాజ్జపల్లి రాజు, దొగ్గల భాస్కర్, మ్యాకమల్ల అశోక్, కొండు భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రాయ్ జయంతి వేడుకలకు హాజరైన ప్రభుత్వ విప్



**-మోటు కొండూరులో సన్న బియ్యం పంపిణీ చేసిన విప్ బీర్ల ఆయిలయ్య..**
**-జై బాపు జై బీమ్ జై సమ్మిదాన్ హాజరైన ఇంచార్జీ బొజ్జ సంధ్యారెడ్డి..**
**యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 05 / మన వార్త జిల్లా ప్రతినిధి**
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య. అనంతరం మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రాయ్ 118 వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మోటకొండూరు మండలంలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం పథకాన్ని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య రేషన్ కార్డుదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొడ్డు బియ్యం వల్ల ఎక్కువగా వ్యాపారం జరుగుతుందని , సంపన్నులు తినే సన్నబియ్యాన్ని పేదలు కూడా తినాలని ఉద్దేశంతో రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సన్నబియ్యాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏవంత్ రెడ్డి గారు పంపిణీ చేస్తున్నారన్నారు. అందుకు ముఖ్యమంత్రికి ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపుమేరకు జై బాపు జై భీమ్ జై సమ్మిదాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య , కార్యక్రమ జిల్లా ఇంఛార్జ్ బొజ్జ సంధ్య రెడ్డిలు హాజరయ్యారు. ముందుగా వారు అంబేద్కర్ విగ్రహానికి మరియు జడ్జీవన్ రాయ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా నుండి స్థానిక ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించి సమావేశంలో పాల్గొన్నారు. సమావేశం అనంతరం ప్రతిజ్ఞ చేశారు.గాంధీ అంబేద్కర్ ఆశయాలను వారి సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. నేడు పేద బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని..ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులే ముఖ్యమన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదు.. అంబేద్కర్ గాంధీ పూలే లాంటి గొప్ప గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథం అన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి ప్రభుత్వం 2 వేల 858 కోట్లు ఖర్చు చేసి ప్రతి ఒక్క పేద కుటుంబానికి ప్రతి మనిషికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని , మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ ఉద్దేశమని, ప్రతి సంక్షేమ కార్యక్రమంలో మహిళలను చైతన్యం పరుస్తూ ముందంజలో ఉండేలా ప్రభుత్వ ఆలోచనలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం ఏర్పడే తర్వాత ఎన్నో బ్రిడ్జిలు నిర్మించి ఆలేరు నియోజకవర్గంలో 120 చెరువులు నింపి పంటలు సమృద్ధిగా పండించు కుంటున్నామని , నీళ్లు , నిధులు , నియామకాలు అనేదే ప్రభుత్వ లక్ష్యమని దానికి అనుగుణంగా ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలను ఈ ప్రజా ప్రభుత్వంలో నిర్మించి తీరుతామని , జిల్లాలోనే మోటకొండూరు మండలాన్ని ఆదర్శం మండలంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు రేషన్ కార్డుదారులు తదితరులు పాల్గొన్నారు.

## దళితుల సామాజిక రాజకీయ హక్కుల కోసం పోరాడిన నేత.. బాబు జగ్జీవన్ రావ్



**-జడ్జీవన్ రాయ్ కి నివాళులర్పించిన భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి..**
**-హాజరైన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి..**
**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 05 / మన వార్త జిల్లా ప్రతినిధి**
బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతిని పురస్కరించుకొని శనివారం రోజు స్థానిక ప్రిన్స్ చౌరస్తా వద్ద భువనగిరి మాజీ శాసన సభ్యులు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పైళ్ల శేఖర్ రెడ్డి , జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డిలతో కలిసి స్థానిక జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల సామాజిక రాజకీయ హక్కుల కోసం పోరాడిన మహానేత బాబు జగ్జీవన్ రాయ్ అన్నారు. బాబూజీగా ప్రసిద్ధి చెందిన జడ్జీవన్ రాయ్ జాతీయ నాయకుడు , స్వతంత్ర సమరయోధుడు , సామాజిక న్యాయ పోరాట యోధుడు , అనగారిన వర్గాల ఆశాదీపం , విశిష్ట పార్లమెంటేరియన్ , నిజమైన ప్రజాస్వామ్యవాది , విశిష్ట కేంద్రమంత్రి , సమర్థ పరిపాలనా దక్షుడు , అసాధారణ ప్రతిభావంతుడైన వక్త.. బాబు జగ్జీవన్ రాయ్. ఆయన అంటరాని వారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దళిత చిహ్నం. ఏప్రిల్ 5వ తేదీన ఆయన జయంతి.. ఒక సామాన్య రైతు కుటుంబంలో 1908 ఏప్రిల్ 5న జడ్జీవన్ రాయ్ జన్మించారన్నారు. ఆయన బనారస్ హిందూ విశ్వవిద్యాలయం నుండి ఇంటర్ సైన్స్ పరీక్షను విజయవంతంగా పూర్తి చేసి తర్వాత కలకత్తా విశ్వవిద్యాలయం నుండి పట్టభద్రుడు అయ్యారన్నారు. 1936-1986 మధ్య యాభై సంవత్సరాల పాటు నిరంత రాయంగా పార్లమెంటు సభ్యుడిగా ప్రపంచ రికార్డు సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## స్వర్ణగిరీశునికి ఘనంగా వసంతోత్సవ సేవ..



**-శోభాయమానంగా వేంకటేశ్వర స్వామి నిత్య కళ్యాణోత్సవం..**
**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 05 / మన వార్త జిల్లా ప్రతినిధి**
యాదాద్రి తిరుమల శ్రీ స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో స్వామివారి నిత్య కైంకర్యములలో భాగంగా ప్రతి శనివారం రోజు ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ఆలయ అర్చకులు మేళతాళాలతో మంగళ వాయిద్యాల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. దేవాలయంలో శ్రీ రామానుజ జీయర్ స్వామి వారికి నవకలశ పంచామృత అభిషేకం నిర్వహించారు. స్వర్ణగిరి దివ్యక్షేత్రం లో శ్రీ అష్టలక్ష్మి మండపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పంచామృతములు , పసుపు , సుగంధ ద్రవ్యాలతో వేద మంత్రోచ్చారణలతో వసంతోత్సవ సేవను శోభాయ మానంగా నిర్వహించడం జరిగింది. అనంతరం అర్చక స్వాములు కర్పూర మంగళహారతులను సమర్పించారు. ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి స్వామివారి నిత్య కళ్యాణ మహెూత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహెూత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 5000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు.సాయంత్రం 6:30 లకుస్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారు జాజ్వల్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలియజేశారు.

## సివిల్ జడ్జ్ కోర్టును ప్రారంభించిన హైకోర్టు జడ్జీలు



**జహీరాబాద్, ఏప్రిల్ 5 (మన వార్తా):** జహీరాబాద్ న్యాయస్థానం కాంపౌండులో అదనపు సివిల్ కోర్టు హాలును హైకోర్టు జడ్జీలు ప్రారంభించారు. శనివారం నాడు హైకోర్టు జడ్జీలు జస్టిస్ సుధ, జస్టిస్ అనీల్ కుమార్ లు ముఖ్య అతిథులుగా హాజరు కోర్టును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సేషన్ జడ్జి భవాని చంద్ర, జిల్లా పాలనాధికారి వల్లూరు క్రాంతి, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, జహీరాబాద్ సీనియర్, జూనియర్ న్యాయమూర్తులు, న్యాయవాదులు, జహీరాబాద్ డిఎస్పీ, సిఐ, ఎస్ఐ లు తదితరులు పాల్గొన్నారు.

## దళిత సంఘాల ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు..




**ఇల్లంతకుంట ఏప్రిల్ 05 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని దళిత సంఘాల ఆధ్వర్యంలో శనివారం రోజున మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దళిత నాయకులు మాట్లాడుతూ కుల రహిత సమాజం కోసం పాటుపడిన బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతిఅఖండ భారతవనికి విశేష సేవలందించిన గొప్ప మహానుభావుడు మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గుండ్రెడ్డి రాజు మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ సావనపెల్లి రాకేష్ మాదిగ,మండల అధ్యక్షుడు మంద రాజు మాదిగ,అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు తడ్కపెల్లి భూమయ్య,ఉపాధ్యక్షుడు రాగటి దేవదాసు ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి సావనపెల్లి శంకర్ మాదిగ,సహాయ కార్యదర్శి బొడ్డు వెంకటేశం మాదిగ,సీనియర్ నాయకులు గన్నేరం నర్సయ్య,పసుల వెంకట్,కాసుపాక శంకర్,బెజ్జంకి శ్రీనివాస్,మచ్చ రాజలింగం,గడ్డం సింహాద్రి కాసుపాక జగన్,మాజీ సర్పంచ్ లు కూనబోయిన భాగ్యలక్ష్మి-బాలరాజు,బద్దం హన్మంత రెడ్డి,పోతరాజు పర్శరాములు,నాయకులు తునికి తిరుపతి,మ్యాకల మల్లేశం,ఎండి జమాల్ దయ్యాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా ఏమిటో చాటుతాం

**కడ్తాల్. ఏప్రిల్ 5. మన వార్త ప్రతినిధి.**

**-మాజీ జెడ్పిటిసి ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ ...**



కడ్తాల్ మండలంలోని ముద్విన్,చరికొండ గ్రామపంచాయతీలలో పర్యటించి బోయిన్ గుట్ట తండాలో నిర్వహించిన సభను విజయవంతం చేసిన మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు తో పాటు మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా రెడ్డిని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ మర్యాదపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. శనివారం వారి నివాసాల్లో కలిసి పూల బుక్కి ఇచ్చి సన్మానించారు. వారి రాకతో కడ్తాల్ బిఆర్ఎస్ కార్యకర్తల్లో నూతన ఉత్సాహం వచ్చిందని త్వరలోనే జరిగే స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా ఏమిటో చాటుతామని తెలిపారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ ను వారు అభినందించారు. సభను విజయవంతంగానడిపించినందుకుఆనందంవ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎస్సీ ఎస్టీ కమిషనర్ రాంపాల్ నాయక్. మాజీ సర్పంచ్ లాల్కోట నర్సింహా గౌడ్. నాయకులు అంజి నాయక్. ఈశ్వర్ నాయక్. శ్రీను నాయక్. ప్రశాంత్.నాయకులు తదితరులు పాల్గొన్నారు



## మొక్కజొన్న పంట నష్టపోయిన రైతులకు

### తక్షణమే నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలి




**-గిరిజనులు అమాయక రైతులు.....**

**-అధికారులు అలసత్వం వహించదు హుస్సేన్ నాయక్ ...**

**వెంకటాపురం ఏప్రిల్ 5 మనవార్త** పలు రకాల కంపెనీల మొక్కజొన్న విత్తనాలు వేసి నష్టపోయిన గిరిజనులు అందరికీ తక్షణమే నష్టపరిహారం చెల్లించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. నకిలీ విత్తనాలు పంపిణీ చేసిన కంపెనీలపై రానున్న రోజులలో కేసులు వేస్తామని ఆయన హెచ్చరించారు. శనివారం ఆయన వెంకటాపురం మండలంలో మొక్కజొన్న పంట వేసి నష్టపోయిన రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, ఐటీడీఏ పిఓ చిత్ర మిశ్రా, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్లతో కలిసి సమావేశం నిర్వహించారు. సమావేశంలో హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ అమాయక గిరిజనులను ఆసరుగా చేసుకొని కొన్ని కంపెనీల యజమానులు నకిలీ విత్తనాలు సరఫరా చేసి అన్ని విధాలుగా నష్టం చేశారని, విత్తనాలను పంపిణీ చేసిన కంపెనీ యాజమాన్యాలు నకిలీ విత్తనాలను పంపించేసింది వాస్తవమేనని ఒప్పుకొని నేటి వరకు నష్టపరిహారం చెల్లించుకపోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. గత కొద్ది రోజుల క్రితం పంట నష్టపోయిన రైతుల వివరాలు సేకరించిన అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారని, ఆదివాసి గిరిజనులు నష్టపోతున్న క్రమంలో జిల్లా యంత్రాంగం ఏ చర్యలు తీసుకుందని అన్నారు. ఇప్పటికైనా జిల్లా వ్యాప్తంగా నష్టపోయిన రైతులను వివరాలను సేకరించి తక్షణమే నష్టపరియం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నామమాత్రంగా నష్టపరిహారం చెల్లించకుండా పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ దివాకర్ టిఎస్ మాట్లాడుతూ వెంకటాపురం మండలంలో మొక్కజొన్న పంట వేసి నష్టపోయిన రైతుల వివరాలను సేకరించడం జరిగిందని, విత్తనాలను పంపిణీ చేసిన కంపెనీ యజమానియాలతో పలు దఫాలుగా చర్చలు జరిపి నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. పంట నష్టపోయిన రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని పూర్తిస్థాయిలో నష్ట పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, ఎమ్మార్వో లక్ష్మీ రాజనర్సు , జిల్లా సివిల్ సప్లై అధికారి ఫైజల్ హుస్సేన్, విద్యుత్ శాఖ అధికారి నాగేశ్వరరావు, వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్, రైతులు, ఆయా సంబందిత అధికారులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం కోసం అహర్నిశలు శ్రమించిన వ్యక్తి జగ్జీవన్ రామ్..



**-జగ్జీవన్ రామ్ జీవితం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలవాలి..**

**-జగ్జీవన్ రామ్ కి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 05 / మన వార్త జిల్లా ప్రతినిధి**

సమానత్వం సామాజిక న్యాయం కోసం అహర్నిశలు శ్రమించిన వ్యక్తి డా. బాబు జగ్జీవన్ రామ్. ఆలయ జీవితం ప్రతి ఒక్కరికీ మార్గ దర్శకంగా నిలవాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శనివారం రోజు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని ప్రిన్స్ కార్నర్ వద్ద నిర్వహించిన డా. బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకల సందర్భంగా , జిల్లా కలెక్టర్ , జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి , ఆర్డీవో కృష్ణారెడ్డి , వివిధ సంఘ నాయకులతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డా. బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమర యోధుడిగా మాత్రమే కాకుండా , స్వాతంత్ర్యం అనంతర భారత నిర్మాణంలో అపూర్వమైన సేవలు అందించిన మహనీయుడని అన్నారు. 1908 ఏప్రిల్ 5న జన్మించిన ఆయన , స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని , అనంతరం దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన గొప్ప నాయకుడిగా నిలిచారని తెలిపారు. ఆయన అత్యంత కాలం కేబినెట్ మంత్రిగా కొనసాగిన ఘనత గల నేత మాత్రమే కాకుండా , భారత మాజీ ఉప ప్రధాన మంత్రిగా , కార్మిక శాఖ మంత్రిగా , వ్యవసాయ మంత్రిగా , రక్షణ మంత్రిగా వివిధ కీలక బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. వ్యవసాయ మంత్రిగా పనిచేసి గ్రీన్ రివల్యూషన్‌ను సమర్థవంతంగా అమలు చేసి దేశాన్ని ఆహార ధాన్యాల పరంగా స్వయం సమృద్ధిగా మార్చిన వారని పేర్కొన్నారు. రక్షణ మంత్రిగా ఇండో-పాక్ యుద్ధ సమయంలో భారతదేశానికి విజయాన్ని సాధించిపెట్టడంలో ఆయన నాయకత్వం విశేషమని , బంగ్లాదేశ్ స్వాతంత్ర్యంలో ఆయన పాత్రను మరువలేమని అన్నారు. విద్యార్థులు ఆయన ఆదర్శంగా తీసుకొని తరతరాలుగా మార్చేది చదువు ఒక్కటే కావున కష్టపడి చదువుకొని సమాజంలో ముందు ఉండాలని , భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగి ఆర్థికంగా ఎదగాలని అన్నారు. సామాజిక విప్లవానికి ఆయన చేసిన కృషి అపూర్వమని , డా.బి.ఆర్.అంబేద్కర్ గారి తీరునే ఆయన కూడా అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడారని తెలిపారు. అంటరాని తనాన్ని నిర్మూలించేందుకు చేసిన కృషి సమాజానికి దిశానిర్దేశకంగా నిలిచాయని అన్నారు. సమానత్వం , సామాజిక న్యాయం కోసం అహర్నిశలు శ్రమించిన నేతగా బాబు జగ్జీవన్ రామ్ భారత చరిత్రలో నిలిచిపోయారని అభిప్రాయపడ్డారు. పట్టణంలోని మిగిలి ఉన్న అంబేద్కర్ భవన నిర్మాణ పనులు త్వరలో పూర్తి చేసుకొని ప్రారంభించుకొని విద్యార్థులు చదువుకోవడానికి ఒక మంచి అవకాశం ఉందని అన్నారు. నేటి యువత ఆయన జీవితం నుండి ప్రేరణ పొందాలని , ఆయన ఆదర్శాలను అనుసరించాలని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వం యువకుల కోసం రాజీవ్ యువ వికాసం ప్రవేశపెట్టినందున ఈనెల 14 వ తేదీ వరకు గడువు ఉన్నందున ప్రతి ఒక నిరుపేద కుటుంబాలు దరఖాస్తు చేసుకొని ప్రభుత్వం అందించే రాయితీని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి , జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తి , భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి , ఎస్సీ కులాల సంక్షేమ , అభివృద్ధి శాఖ అధికారి వసంత కుమారి , ఈ.డి ఎస్సీ కార్పొరేషన్ శ్యాంసుందర్ , జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి యాదయ్య , ఇతర జిల్లా అధికారులు , మున్సిపల్ కమిషనర్ రాజలింగం , మాజీ మున్సిపల్ చైర్మన్లు , వైస్ చైర్మన్ , ఇతర ప్రజా ప్రతినిధులు , వివిధ కుల సంఘ నాయకులు , ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలి



**-ఎస్టి జాతీయ కమిషన్ జాటోత్ హుస్సేన్ నాయక్ కి వినతి పత్రం అందజేసిన గొండ్వానా సంక్షేమ పరిషత్...**

**వెంకటాపురం ఏప్రిల్ 5 మనవార్త** శనివారం నాడు వెంకటాపురం మండలం చిరుతపల్లి గ్రామంలో బాండ్ మొక్కజొన్న వేసి ప్రాణాలు కోల్పోయిన రైతు కుంటుంబాలను పరామర్శించడానికి వచ్చిన జాతీయ ఎస్టి కమిషనర్ జేటోత్ హుస్సేన్ నాయక్ ని కలిసిన గొండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గొండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి మాట్లాడుతు ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలం కేంద్రంగా ఒక న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని అన్నారు. ఆదిమ జాతి తెగలు వెనుక బడి ఉన్నారని, మా చట్టాలు జీవోలు పూర్తి స్థాయిలో అమలు కావాలంటే మాకు ప్రత్యేకంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేస్తే మా జీవన విధానానికి లా ఎంతో తోడ్పడుతుందని అన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నో ఫిర్యాదు చేసినప్పటికీ ధర్నాలు రాస్తారో చేసినప్పటికీ ఈ ప్రభుత్వం ఆదివాసులపై నిరంకుశ విధానాన్ని చూపుతుందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం తర్వాత భద్రాచలంకి కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేసి ఆదివాసి జీవన విధానానికి తోడ్పడేలా చూడాలని కోరడం జరిగింది. ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్,వెంకటాపురం మండల నాయకులు పర్శిక అనిల్,పూనెం అర్జున్, బాబురావు ఈ కార్యక్రమంలో ఉన్నారు.

## ఐక్యత ఫౌండేషన్ తరపున పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు...



**ఊరుకొండ.ఏప్రిల్ 5. మన వార్త ప్రతినిధి** ఉర్కొండ మండలం ఉర్కొండ పేట ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నఐక్యత ఫౌండేషన్ చైర్మన్,టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిస్వామివారిదర్శనంఅనంతరందేవాలయానికి విచ్చేసే భక్తుల సౌకర్యార్థం రక్షిత త్రాగునీటికోసమై దేవాలయకమిటీకోరికమేరకుసుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఐక్యత ఫౌండేషన్ సహకారంతో5,00,000ఐదు లక్షలతోబోర్ మోటర్ తో సహామినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు ఈరోజు భూమి పూజ చేసి పనులు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూతన ఇష్టదైవం పబ్బతి ఆంజనేయస్వామి స్వామి దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని,అలాగే దేవాలయ కమిటీ విజ్ఞప్తిమేరకు భక్తుల సౌకర్యార్థం ఐక్యత ఫౌండేషన్ సహకారంతో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు ఈరోజు భూమి పూజ చేయడం జరిగిందని,ఎంతో ప్రాముఖ్యతకలిగినపబ్బతిఆంజనేయస్వామి వారికి తన వంతు సేవ చేసుకొనేభాగ్యందక్కడంసంతోషంగాఉందనిదేవాలయానికిసంబంధించిఎలాంటిసహకారానికైనముందుటామనితెలియజేశారు. దేవాలయ కమిటీ చైర్మన్ మరియుపాలకవర్గంసభ్యులుమాట్లాడుతూఅడగగానే గొప్ప మనసుతో స్పందించి మినరల్ వాటర్ ప్లాంట్ మరియు బోర్ మోటర్ ఏర్పాటు చేస్తున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలుతెలుపుతూ,ఆంజనేయస్వామి వారి ఆశీస్సులతో ఇంకా ఉన్నత స్థానాలకు చేరుకొనీ ముందుకు సాగాలని కోరుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోదేవాలయ పాలకమండలి చైర్మన్ సత్య నారాయణ రెడ్డి, ఈ.వో సత్య చంద్రారెడ్డి,ఊరుకొండ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి,పిఎసిఎస్ మాజీ చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి,అయూబ్ పాషా,రమేష్ నాయక్,అబ్దుల్ సమీ,గోపి,శ్రీనివాసులు,యూత్ ప్రెసిడెంట్ ఆదినారాయణ, వహీదోద్దీన్,మనోహర్ రెడ్డి, ఆరిఫ్,పాలకమండలి సభ్యులు ఆలయ అర్చకులు దత్తాత్రేయ శర్మ ,మహేష్, మాజీప్రజాప్రతినిధులుతదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ని కించపరిచిన అమిత్ షా ప్రజా ఆగ్రహానికి గురి కాక తప్పదు



**- మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్...**

**కమలాపూర్ మన వార్త ప్రతినిధి ఏలిమిరాజు ( ఏప్రిల్ 05 )** హన్మకొండ జిల్లా కమలాపూర్ మండల పరిధిలోని గుండేడు కొత్తపల్లి కన్నూర్ లో జై బాపు జై భీమ్ జై సంవిదాన్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర జోరుగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ మాట్లాడుతూ పార్లమెంట్ లో కేంద్ర మంత్రి అమిత్ షా రాజ్యాంగాన్ని అవమానపరిచి మొత్తం భారతదేశాన్ని అవమానించారని అన్నారు. డా,, బాబాసాహెబ్ అంబేద్కర్ భారతదేశ రాజ్యాంగ రూపకర్తగా ప్రపంచవ్యాప్తంగా ఖ్యాతి గడించి భారతదేశ ప్రజల అభ్యున్నతికి పాటుపడ్డారని జాతి పిత మహాత్మా గాంధీ సత్యాగ్రహ దీక్ష చేపట్టి భారతదేశానికి స్వతంత్రం రావడానికి కారాకులయ్యారని అన్నారు. అలాగే భారతదేశ రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ మరియు జాతిపిత మహాత్మా గాంధీని కించపరిచే విధంగా మాట్లాడిన అమిత్ షా క్షమాపణ చెప్పాలని, తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని ఈ సందర్భంగా ఆమె డిమాండ్ చేశారు . మరియు కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు డా,, గుండపు చరణ్ పటేల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పుల్లూరి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ పేద ప్రజల గుండెల్లో అంబేద్కర్ మహాత్మా గాంధీ చిరస్థాయిగా నిలిచారని,భారతదేశ ప్రజలందరూ రాజ్యాంగం ప్రకారం తమ హక్కులు కలిగి ప్రజాస్వామ్యంలో పేద ప్రజలు ముందడుగు వేస్తున్నారని వారుఅన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వైస్ చైర్మన్ ఐలయ్య డైరెక్టర్ వంటకాల అనిల్ రెడ్డి, మాజీ ఎంపీపీ మాట్ల రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోడేటి బిక్షపతి, వంశీధర్ రావు , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్ల శోభన్ బాబు, పెర్కరమేష్ కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం..



**ఇల్లంతకుంట ఏప్రిల్ 05 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):** ఇల్లంతకుంట మండలములోని రేపాక గ్రామములో శనివారం రోజున చలివెంద్రాన్ని గ్రామ యువజనులు అందరు కలసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు గుర్రం ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఎండలు ముదురుతుండడం తో దాహం కూడా బాగా ఉంటుంది కాబట్టి ప్రజల అవసరం నిమిత్తం చలివెంద్రాన్ని ప్రారంభించినందుకు చాలా సంతోషంగా ఉందని దీనివల్ల బాటసారులు మరియు గ్రామములోని వారసంత కు వచ్చే వారికి ప్రతి ఒక్కరికి త్రాగే నీరు సౌలభ్యాన్ని కల్పించిన యువజనులకు గ్రామము తరపున ధన్యవాదములు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ముంశాద్ హైమద్,వేగ్గాలం నత్తయ్య,మొహమ్మద్ మైమూద్,రమేష్,సాధిక్,షాబీర్.శ్రీనివాస్.దిలీప్.కుర్షిద్,అబ్బులు.మహేందర్ రెడ్డి.రెహన్.అహద్.తో పాటు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ అన్నదాన ట్రస్టు కు విరాళం..



**వేములవాడ , ఏప్రిల్ 05 ( మన వార్త ప్రతినిధి నందు రావు ):** వేములవాడ మండలం చింతలటాన వాస్తవ్యులు నిమిశకవి శ్రీకాంత్ స్రవంతి లు కుటుంబ సమేతంగా రాజన్న ను దర్శించుకున్నారు అనంతరం అన్నదాన ట్రస్ట కొరకు 1లక్ష,41వేయి,116 లు అలయ ఏ ఈ ఓ శ్రీమతి జయకుమారి కి అందజేసి రశీదు పొందినారు ఈ కార్యక్రమంలో అకౌంట్స్ అడ్వైజర్ ఆగం రావు ఉన్నారు.

# ప్లాస్టిక్, కాలుష్యము మాదకద్రవ్యాల అవగాహన ర్యాలీ




**హసన్ పర్తి ఏప్రిల్05(మనవార్త ప్రతినిధి):** ఎస్సార్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ఐదవ రోజు సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65వ డివిజన్ ఎల్లాపూర్ గ్రామంలో ఎస్సార్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.కె. రవీందర్ పర్యవేక్షణలో ప్లాస్టిక్ ,కాలుష్యము మాదకద్రవ్యాల పై అవగాహన, స్వచ్ఛభారత్ వంటి అంశాలపై ఒక అవగాహన ర్యాలిని ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీలో సుమారు 212 మంది వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. వారు గ్రామస్తులకు ప్లాస్టిక్ వినియోగము తగ్గించాలని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని పరిశుభ్రత పాటించాలనే సందేశాలను వినూత్నమైన రీతిలో అందించారు ఈ ర్యాలీ ద్వారా ప్రజలలో సామాజిక బాధ్యతను పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి..



**జమ్మికుంట, ఏప్రిల్ 05( మన వార్త ప్రతినిధి):** బాబు జగ్జీవన్ రామ్ దళిత జాతిలో పుట్టిన గొప్ప నేతఅని మాజీ జెడ్పిటిసి అన్నారు.డాక్టర్. బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతిని పురస్కరించుకుని జమ్మికుంటలోని మాజీ జెడ్పిటిసి కార్యాలయంలో జయంతి వేడుకలు మాజీ జెడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జమ్మికుంట మాజీ జెడ్పిటిసి మాట్లాడుతూ డాక్టర్. బాబు జగ్జీవన్ రామ్ దళిత జాతిలో పుట్టిన గొప్ప నేతఅని కొనియాడారు. స్వతంత్ర సమరయోధుడిగా మొట్టమొదటి భారత దేశ ఉప ప్రధానిగా దేశానికి ఎన్నో సేవలు చేశారని, ఉప ప్రధానిగా ఉన్నప్పుడు భారతదేశంలో అనేక సంస్కరణలకు నాంది పలికిన గొప్ప దేశభక్తులుగా పేరుగాంచిన నేత అని ఆయన సేవలను కొనియాడారు. ఆనాటి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా హరిత విప్లవానికి నాంది పలికిన గొప్ప సంస్కరణ యోధుడిగా పేరుగాంచిన మహానయుడని, సమాజంలో అసమానతలు తొలగాలని నిరంతరం కృషి చేసిన గొప్ప నాయకుడని వారు సందర్భంగా పేర్కొన్నారు. నూతన తరానికి మార్గదర్శకంగా బాబు జగ్జీవన్ రావ్ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్మిక శాఖ మంత్రిగా కార్మికుల కోసం కృషి చేసిన గొప్ప యోధుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పోడేటి అనిల్, గొట్టి హర్షవర్ధన్ ,అరవింద్, హరికృష్ణ ,మహేష్ ,ప్రకాష్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి 50 కిలోల బియ్యం వితరణ..




**జమ్మికుంట, ఏప్రిల్ 05( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కేశవపూర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన జీడి లక్ష్మి కుటుంబాన్ని 15వ వార్డు కాంగ్రెస్ నాయకులు పాతకాల అనిల్ పరామర్శించి కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ జీడి లక్ష్మి మృతి ఆ కుటుంబానికి తీరని లోటని ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించడం జరిగిందని తెలిపారు. ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడం సంతోషంగా ఉందని వార్డు ప్రజల సంక్షేమమే తన లక్ష్యమని రాబోయే రోజుల్లో వార్డు ప్రజలకు అండగా ఉండి వారి సమస్యలపై స్పందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైస రమేష్, పాతకాల అనిల్, బాణాల సుధాకర్, కిషన్ ,కమలాకర్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల ప్రిన్సిపల్ ల నిర్లక్ష్యం కారణంగానే కరాటే మాస్టర్ కు 30 వేల రూపాయల నష్టం




**హసన్ పర్తి ఏప్రిల్05(మనవార్త ప్రతినిధి):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65 వ డివిజన్ ఎల్లాపూర్ గ్రామానికి చెందిన కరాటే మాస్టర్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ సమాజంలో మహిళలపై అత్యాచారాలు వివిధ సమస్యల నివారణకై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సర్వ శిక్షణ అభియాన్ కార్యక్రమం ద్వారా పాఠశాల స్థాయి నుండిడే బాలికలకు ఆత్మరక్షణ కొరకు ప్రభుత్వం విద్యాశాఖ చేపట్టిన రాణి రుద్రమదేవి ఆత్మరక్షణ సెల్ఫ్ డిఫెన్స్ కార్యక్రమంలో భాగంగా మూడు నెలలు నవంబర్ డిసెంబర్ జనవరి ఈ శిక్షణ పూర్తి కావడం జరిగింది దీనికిగాను విద్యాశాఖ అధికారులు కరాటే మాస్టర్లకు నెలకు 5000 చొప్పున ఆయా పాఠశాలల అకౌంట్లోకి వేతనం జమ చేయడం జరిగింది ఈ క్రమంలో ఎం జె పి వర్ధన్నపేట బాలికల పాఠశాల మరియు ఎం జె పి హనుమకొండ బాలికల పాఠశాల అకౌంట్లో జమ చేయబడిన కరాటే మాస్టర్ వేతనము 30 వేల రూపాయలు బ్యాంకు నుండి విడుదల చేయకపోవడాని బట్టి మార్చి 31 నాటికి ఆర్థిక సంవత్సరం ముగిసిపోవడంతో ఇట్టి డబ్బులు ప్రభుత్వ ఖజానాకు తిరిగివెళ్లడం జరిగింది సంబంధిత పాఠశాల ప్రిన్సిపల్ తగిన సకాలంలో స్పందించి బ్యాంకు నుండి వేతనం ఇవ్వకపోవడంతో తాను 30 వేల రూపాయలు నష్టపోవడం జరిగింది అని కరాటే మాస్టర్ రేణు కుంట్ల దుర్గాప్రసాద్ తన గోడును వెల్లబోసుకున్నాడు ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి ఎం జె పి వర్ధన్నపేట పాఠశాల ప్రిన్సిపల్ మరియు ఎం జె పి హనుమకొండ ప్రిన్సిపల్ గార్ల నుండి తనకు రావలసిన 30 వేల రూపాయల మంజూరు చేయించగలరని కరాటే మాస్టర్ ప్రభుత్వాన్ని కోరుతున్నాడు.

# బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**వరంగల్ జిల్లా ఏప్రిల్ 05(మనవార్త ప్రతినిధి):** ఇంటర్మీడియట్ స్పాట్ వాల్యూవేషన్ క్యాంప్ ల్ బి కాలేజ్ లో ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యాక్షులు నారాయణ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా క్యాంప్ ఆఫీసర్ శ్రీదర్ సుమన్ మరియు జనరల్ 1 మాధవరావు గారు జనరల్2 విజయనిర్మల, ఏ సి ఓస్ అవిలయ్య,అశోక్,వెంకన్న, అశోక్ రావు. ఈ సందర్భంగా శ్రీధర్ సుమన్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతగానో పరితపించేవాడని, అణగారిన వర్గాలు అభివృద్ధి చెందిన నాడే దేశం అభివృద్ధి చెందినట్లు అని అన్నారని అన్నారు సంగం బాధ్యులు కుమారస్వామి సురేందర్ చేయడం రమేష్ అనిల్ కుమార్ రమేష్ నాయక్ రవీంద్ర నాయక్ ప్రభాకర్ నాగేశ్వరరావు అనిల్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# మాతృ ప్రేమను చాటుకున్న వృద్ధ యాచకురాలు



**–కుమారుని పుట్టినరోజు సందర్భంగా 1021/– రూపాయల విరాళం అందజేత...**

**వేములవాడ ఏప్రిల్ 05 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)** వంగళ సుజాత అనే వృద్ధ మహిళ యాచక వృత్తి చేస్తూ వేములవాడ గుడికి వచ్చే భక్తుల నుండి దాన ధర్మాన్ని ఆశిస్తూ వచ్చిన రూపాయి రూపాయి డబ్బులు జమచేసి హైదరాబాదులో తన కొడుకు దినసరి కూలీగా చిన్నచిన్న పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు తనలా యాజక వృత్తి చేస్తున్న వారికి అన్నదానం చేయాలని సంకల్పంతో రోజు అన్నదానం చేస్తున్న మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ వారికి తన కుమారుని జన్మదినాన్ని పురస్కరించుకొని తాను జమచేసిన 1021/– రూపాయలను అన్నదానానికి అందించిందని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు.సుజాత మాట్లాడుతూ తాను దాచుకున్న డబ్బు నుండి కొడుకు పుట్టిన రోజుకు అన్నదానం చేయడం సంతోషంగా ఉందని అన్నారు.యాచక వృత్తి చేసి కూడబెట్టిన డబ్బులు నుండి పేదలకు అన్నార్తులకు అన్నదానానికి విరాళంగా అందించిన వంగల సుజాత ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తుందని ట్రస్టు సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్ వొడ్యాల వేణు నాగుల చంద్రశేఖర్ పాత సంతోష్ పసుల శ్రీనివాస్ సగ్గు రాహుల్ పాల్గొన్నారు.

# రామయ్య ఆలయ అధికారుల లీలలు కనవయ్య..

–దేవాలయంలో సౌకర్యాలు కరువు...
–అసంపూర్తిగా ఆలయం ముస్తాబు...
–నీరు త్రాగడానికి గ్లాసులు కరువు...
–వాడిపాడేసిన బాటిలే దిక్కు....
–కార్యనిర్వహ అధికారి నిర్వహణ లోపం...
–మసకేసిన ముఖద్వారం గోపురం...




**జమ్మికుంట, ఏప్రిల్ 05( మన వార్త ప్రతినిధి):** అపర భద్రాద్రిగా పేరుగాంచిన కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ నియోజకవర్గం ఇల్లందకుంట దేవాలయానికి ఘన చరిత్ర ఉంది. ప్రతి యేడు శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతాయి. బ్రహ్మోత్సవాలకు పరిసర ప్రాంతాలతో పాటు వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వస్తారు. శ్రీరాముని దర్శనం కోసం వచ్చే భక్తులకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో ఆలయ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. భక్తులు దాహార్థి తీర్చుకోవడానికి ఏర్పాటు చేసిన త్రాగునీటి సౌకర్యం వద్ద నీరు త్రాగడానికి క్లాసులకు బదులు వాడిపడేసిన ప్లాస్టిక్ బాటిల్ (బాటిల్ను సగానికి కట్ చేసి)ఏర్పాటు చేశారు. గత్యంతరం లేక భక్తులు వాటితోనే త్రాగి దాహార్తి తీర్చుకుంటున్నారు.కొంతమంది భక్తులు చేతితో తాగుతున్నారు. అదేవిధంగా బ్రహ్మోత్సవాలకు ఆలయాన్ని అన్ని హంగులతో, రంగులతో తీర్చిదిద్దావలసిన ఆలయ నిర్వాహకులు పడమర వైపునున్న ముఖ ద్వారం గోపురానికి రంగులు అద్దలేదు. రంగుల అద్దటం మరిచిపోయారా, కావాలనే వదిలేశారా, సరిపడా రంగులు వేయడానికి ఖజానాలో సొమ్ము లేదా అని భక్తులు ప్రశ్నించుకుంటున్నారు. అరకొర వసతులు ఏర్పాటు చేసి, ఆలయం ముస్తాబు అసంపూర్తిగా వదిలేసి, ఆలయ కార్యనిర్వహకులు,ఆలయ సిబ్బంది ఏంచేస్తున్నారని భక్తులు,స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు దృష్టి సారించాలని కోరుతున్నారు.



# తెలంగాణ అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి..



**జమ్మికుంట, ఏప్రిల్ 05( మన వార్త ప్రతినిధి):** తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం హుజురాబాద్ నియోజకవర్గ ఇంఛార్జి రాచపల్లి సాగర్ అధ్వర్యంలో మండలంలోని కోరపల్లి రోడ్డులోని మార్కెట్ కమాన్ దగ్గర ఏర్పాటు చేసిన భారత దేశ మాజీ ఉప ప్రధాని అయిన బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు రాచపల్లి వంశీ పులాల నరేష్ రాచపల్లి సాగర్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల కోసం భారతదేశంలోని ప్రజలకు కావాల్సిన సేవలను అందించారు అలాగే ప్రజలు ఆయన మార్గంలో నడిచి ఆయన ఆశయాలకు అనుగుణంగా ఉండాలని కోరారు. అలాగే జమ్మికుంట లోని కోరపల్లి రోడ్డు లోని వ్యవసాయ మార్కెట్ గల కామాన్ వద్ద బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాచపల్లి వంశీ,జిల్లా ఉపాధ్యక్షులు పులాల నరేష్ ,జిల్లా కార్యదర్శి సలిగంటి సతీష్ ,స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, అంబేద్కర్ సంఘం నాయకులు శనిగరపు తరుణ్ కుమార్, రాచపల్లి అశ్విన్, గరిగంటి శ్రీధర్, కుక్కల రమేష్, గరిగంటి లింగమూర్తి, ముంజల రాజేష్, కొలిపాక శ్రీను, గరిగంటి వాసు, గరిగంటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.